భావితరాలకు హిందూ ధర్మం విశిష్టత తెలిసేలా

విశాలాంధ్ర - సింహాచలం : సింహగిరిపై రాజగోపురం ప్రక్కన రూ 10.5 లక్షల వ్యయంతో నిర్మించనున్న దీపాలంకరణ సేవ మండపానికి అనువంశిక ధర్మకర్త అశోక్ గజతిరాజు, ఈఓ ఎస్ శ్రీనివాసమూర్తి శంఖు స్థాపన చేశారు. పిదప నూతన కేశఖండన శాల ను ధర్మకర్త ప్రారంభించారు. పిదప అయన విలేఖరులతో మాట్లాడుతూ భావితరాలకు హిందూ ధర్మం విశిష్టత తెలిసేలా మనం మన కర్తవ్యాన్ని, ధర్మాన్ని, దైవ భక్తిని నేర్పాలన్నారు. గత ప్రభుత్వం హయంలో దేవాదయ శాఖ పాలన గాడి తప్పడం వలన ప్రస్తుతం హిందూ దేవాలయాల పరిస్థితి మారిందని, ప్రస్తుత ప్రభత్వం సర్వ మత సౌభ్రాతత్వాన్ని కాపాడే విధంగా ప్రణాళికలు ఉన్నాయన్నారు.

ప్రజల హృదయాలలో నిల్చిన వ్యక్తి కామ్రేడ్ పోతిన సన్యాసిరావు

40వ వర్ధంతి సభలో అఖిలపక్ష నాయకులు

విశాలాంధ్ర - విశాఖ : మధురవాడ ఏరియాలో విద్య, వైద్యం, సిటీ బస్సులు తదితర మౌలిక సదుపాయాలు కల్పన కోసం విశేషంగా కృషి చేసిన సిపిఐ నాయకుడు, మాజీ శాసనసభ్యులు కామ్రేడ్ పోతిన సన్యాసిరావు ఈ ప్రాంత ప్రజలు హృదయాలలో చిరంజీవిగా నిలిచిపోయారని సోమవారం మధురవాడలో సిపిఐ, క్వారీ సోసైటీ సంయుక్త నిర్వాహణలో జరిగిన పోతిన 40 వ వర్ధంతి కార్యక్రమంలో పలువురు నివాళులర్పించారు. సహకార రంగంలో మధురవాడ క్వారీ సొసైటీ స్థాపించి 430 మంది కుటుంబాలకు ప్రత్యక్షంగా, ఎందరికో పరోక్షంగా ఉపాధి కల్పనకు, మధురవాడలో ఉన్నత పాఠశాల ఏర్పాటు కోసం, రహదారులు, పాఠశాలలు, మంచి నీరు మొదలైన సౌకర్యాలు కల్పనకు రెండు సార్లు శాసనసభ్యులుగా కృషి చేశారని వక్తలు కొనియాడారు. సిపిఐ జిల్లా కార్యదర్శి మరుపిళ్ల పైడిరాజు అధ్యక్షతన జరిగిన ఈ వర్ధంతి కార్యక్రమంలో ఎండాడ, మధురవాడ మాజీ సర్పంచులు చెన్నా దాసు, కుడితి రామారావు, అఖిలపక్ష పార్టీల నాయకులు పోతిన శ్రీనివాసరావు, మొల్లి లక్ష్మణ రావు, పిళ్ల కృష్ణమూర్తి పాత్రుడు, వాండ్రాసి అప్పలరాజు, పిళ్ల సూరిబాబు, నాగోతి సత్యనారాయణ (జపాన్), డి.అప్పలరాజు, పోతిన రాధ, పోతిన ప్రసాద్, ఎం.డి బేగం, వాండ్రాసి సత్య నారాయణ, జెడి నాయుడు, క్వారీ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు పిళ్ల అప్పన్న, వాండ్రాసి రవికుమార్, నాగోతి శివాజీ, నమ్మి శ్రీనివాస రావు, క్వారీ పాలకవర్గం సభ్యులు, సన్యాసిరావు పాల్గొన్నారు.

పెదగంట్యాడ : కమ్యూనిస్టు పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ పో తిన సన్యాసి రావు ఆశయ సాధన కు సీపీఐ శ్రేణులంతా కృషి చేయాలని గాజువాక నియోజక వర్గ సీపీఐ కార్యదర్శి కసి రెడ్డి సత్యనారాయణ పిలుపు నిచ్చారు. సోమ వారం పెద గంట్యాడ సిపిఐ కార్యాలయం లో స్వర్గీయ పో తిన సన్యాసి రావు 40 వ వర్ధంతి కార్యక్రమం జి. ఆనంద్ అధ్యక్షతన జరిగింది. తొలుత సన్యాసి రావు చిత్రపటానికి సిపిఐ శ్రేణులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం నియోజక వర్గ సీపీఐ కార్యదర్శి కసి రెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ పో తిన సన్యాసి రావు శాసన సభ్యునిగా ఉక్కు నిర్వాసితులకు స్టీల్ ప్లాంట్ లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ బలోపేతం , ప్రజల సమస్యలపై పోరు సాగించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పల్లెటీ పోలయ్య, జి.ఆనంద్, కె.అచ్యుత రావు, ఏల్లెటి శ్రీనివాస్, కె.రాజ బాబు, కె. పోతన్న, పి. దుర్గా రావు, సోమేష్, శివ, ఈశ్వర్‌రావు పాల్గొన్నారు

మల్కాపురం : కామ్రేడ్ పోతన సన్యాసిరావు సేవలు మరువలేనివని ఆయన పార్ట్ పరంగా పేద బలహీన వర్గాలకు ఎన్నో ఎన్నో సేవలు చేశారని సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు కాండ్రేకులు సత్యాంజనేయ పేర్కొన్నారు సోమవారం పారిశ్రామిక ప్రాంతం పరిధి 61 వ వార్డు సిపిఐ గ్రామ మండల లో 40వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ పెందుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఎన్నో సేవలు అందించి పేద బలహీన వర్గాలకు సొంతిల్లు కల్పించిన ఘనత ఆయనదేనని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్టీల్ ప్లాంట్ పరిరక్షణే మా విధానం, మా నినాదం

- నా రాజీనామాపై మీవి చవకబారు విమర్శలు - వైసీపీపై గంటా ఫైర్

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం కాకుండా చూడడమే టిడిపి విధానమని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. వాజ్ పాయ్ ప్రధానిగా ఉన్నప్పుడు పెట్టుబడుల ఉపసంహరణ ప్రతిపాదన ఆగినా, ప్రైవేటీకరణ జరగబోదని స్టీల్ మంత్రి కుమారస్వామి విశాఖలో ప్రకటించినా అది టిడిపి వల్లే సాధ్య పడిందనేది తెలుసుకోవాలని హితవు పలికారు. సోమవారం సింహాచలం పవిత్రోత్సవాల్లో పాల్గొన్న ఆయన తనను కలిసిన మీడియాతో మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ ఒక పరిశ్రమ కాదని, తెలుగు ప్రజల ఆత్మ గౌరవం, గుండె చప్పుడని పేర్కొన్నారు. స్టీల్ ప్లాంట్ కోసం ఎమ్మెల్యేగా తాను చేసిన రాజీ నామాపై 3 సంవత్సరాల పాటు తాత్సారం చేసి ఎటూ తేల్చకుండా ఎమ్మెల్సీ ఎన్నికల సమయానికి ఆమోదించి వైసీపీ రాజకీయం చేసిందని విమర్శించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎమ్మెల్యే ఓటుకు ఉండే ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని రాజీనామా విషయమై కోర్టుకు వెళ్లానే తప్ప, కేవలం రెండు నెలల గడువున్న పదవి కోసం కాదని తెలుసుకోవాలన్నారు. టిడిపి పోటీ పెట్టకపోవడం వల్ల ఎమ్మెల్సీగా గెలిచిన నాయకుడు, మంత్రిగా ఉంటూ రాష్ట్రంలో అత్యధిక ఓట్ల తేడాతో ఓడిపోయిన కోడికి గుడ్డుకు తేడా తెలీని మరో వైసీపీ నాయకుడు ఈ అంశంపై చవకబారు విమర్శలు మానుకోవాలని సూచించారు. వైసీపీ దిగజారుడు రాజకీయాలు మానుకోకపోతే ఇప్పుడు వచ్చిన 11 స్థానాల్లో ఒకట్లు పోయి వచ్చే ఎన్నికల్లో గుండు సున్నా మాత్రమే మిగులుతుందని హెచ్చరించారు.

రాష్ట్రస్థాయి ఆటియా-పాటియాలో భీమిలి కేజిబివికి ద్వితీయస్థానం

అభినందించిన డిఈఓ చంద్రకళ

విశాలాంధ్ర - భీమిలి : రాష్ట్రస్థాయిలో జరిగిన 9వ ఆటియా - పాటియా గేమ్స్‌లో భీమిలి కేజీబివి విద్యార్థినులు ద్వితీయస్థానంలో గెలుపొందడం అభినంద నీయమని జిల్లా విద్యాశాఖ అధికారిని చంద్రకళ, అడిషనల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలియజేసారు. కర్నూలు జిల్లా డిఎస్ఏ ఔట్ డోర్ స్టేడియంలో జరిగిన అండర్ 17 బాయ్స్ అండ్ గర్ల్స్ పోటీలలో రాష్ట్రం నుండి 22 జిల్లాల్లో ఉండే విద్యార్థులు పాల్గొనగా, భీమిలి కేజీబివి పాఠశాల నుండి 9,10, ఇంటర్ చదువుతున్న విద్యార్థినులకు ద్వితీయస్థానం వచ్చింది. క్రీడారంగాల్లో అత్యున్నత ప్రతిభ కన బర్చిన విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని అన్నారు. కస్తూరిభా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు చదువులోనే కాదు, క్రీడారంగాల్లో కూడా ప్రతిభ కన బరుస్తున్నారని అన్నారు. విద్యార్థులను అభినందించిన వారిలో జిసిడిఓ కలీషా బేగం, ప్రిన్సిపాల్ గంగా కుమారి ఉన్నారు. విద్యార్థులకు క్రీడలపట్ల అత్యున్నత ప్రతిభ కనబరిచేవిధంగా తర్ఫీదు నిస్తున్న పిఈటి వరలక్ష్మికి ప్రత్యేక అభినందనలు తెలియజేసారు.

ఘనంగా వరసిద్ధి వినాయక మహోత్సవాలు

విశాలాంధ్ర - మల్కాపురం : పారిశ్రామిక ప్రాంతం పరిధి 61.వార్డ్ ప్రకాశనగర్ డైనమిక్ యూత్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా సోమవారం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వార్డ్ మహిళా అధ్యక్షురాలు సర్వసిద్ది శ్రీలక్ష్మి కార్య క్రమాన్ని ప్రారంభించే అన్న ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువత మహిళలు పాల్గొన్నారు.

పెందుర్తి : జీవీఎంసీ 95వ వార్డు పరిధి పాపయ్యరాజుపాలెం సమీపంలోని భవానినగర్ లో భారీ మండపంలో ఏర్పాటు చేసిన శ్రీ బొజ్జ గణపయ్య స్వామిని స్థానిక కార్పోరేటర్ ముమ్మన దేముడు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన భారీ అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అన్న ప్రసాదాలు వడ్డించారు. వినాయక ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన నిర్వాహకులను ముమ్మన దేముడు అభినందించారు. ఈకార్యక్రమంలో భవాని నగర్ ప్రెసిడెంట్ బొడ్డు నారాయణమూర్తి, గురువు గారు, చిన్నం నాయుడు, కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

విశాఖ పోర్టులో ఘనంగా స్వచ్ఛత హీ సేవ 2024 ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : స్వచ్ఛ భారత్ మిషన్ 10వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని విశాఖపట్నం పోర్టు అథారిటీ 2024 సంవత్సరానికి సంబంధించిన స్వచ్ఛత హీ సేవ పక్షోత్సవాన్ని సోమవారం ప్రారంభించింది. ఈ ఏడాది "స్వభావ స్వచ్ఛత - సంస్కార స్వచ్ఛత" థీమ్ తో కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. అక్టోబర్ 2 న మహాత్మా గాంధీ జయంతి రోజున స్వచ్ఛ భారత్ దివస్ తో పక్షోత్సవాలు ముగియనున్నాయి. ఈ సందర్భంగా పోర్ట్ విభాగాధిపతులు, సీనియర్ అధికారులు, ఉద్యోగులతో కలసి డా. ఎం. అంగముత్తు, చైర్ పర్సన్, స్వచ్ఛత ప్రతిజ్ఞను చేపట్టారు. ఈ కార్యక్రమం విశాఖపట్నం పోర్టు పరిపాలన కార్యాలయ భవనంలో జరిగింది. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత నిత్యం జరగాల్సిన కార్యక్రమమని పరిసరాల పరిశుభ్రత వల్ల ఆరోగ్య పరిస్థితులు మెరుగుపడతాయని వివరించారు. ప్రతి ఉద్యోగి తమ పరిసరాలను శుభ్రంగా ఉంచడంలో చురుకుగా పాల్గొనాలని ప్రోత్సహించారు. ఈ పక్షోత్సవంలో భాగంగా స్వచ్ఛ భారత్ పై ప్రజలలో భారీ ఎత్తున ప్రచారం నిర్వహించడం, పౌరుల భాగస్వామ్యం ఎక్కువగా ఉండేటట్లు చూడటం, చెత్త పోగైన స్థలాలను శుభ్రపరిచే కార్యక్రమాలు నిర్వహిస్తారు. పారిశుధ్య కార్మికుల కృషిని గుర్తించడం వంటి కార్యక్రమాలు కూడా ఇందులో భాగంగా చేపడతారు. స్వచ్ఛత హీ సేవ 2024లో భాగంగా, ఉద్యోగులలో అవగాహన కల్పించేదుకు నాటకాలు, స్కిట్స్ వంటి కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో దుర్గేష్ కుమార్ దుబే, డిప్యూటీ చైర్మన్, పి.ఎస్. ఎల్. స్వామి, ఐఓ ఎఫ్ ఎస్, సివిఓ, ఇతర సీనియర్ అధికారులు, సిబ్బంది, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పోర్ట్ కార్యదర్శి టి. వేణు గోపాల్ ఈ సమాచారాన్ని మీడియాకు విడుదల చేశారు.

50,000కు పైగా కార్నియా మార్పిడి చేసిన ఎల్వీపీఈఐ

విశాలాంధ్ర - విశాఖపట్నం : ప్రపంచంలో ఏ సంస్థకూడా ఎన్నడూ సాధించని విధంగా అత్యధిక కార్నియా మార్పిడులు చేసిన విశిష్టతను ఎల్విపి ఈఐలోని శాంతిలాల్ సంఘ్వీ కార్నియా ఇన్స్టిట్యూట్ సాధించింది. ఈ సందర్భంగా నగరంలోని కోడే వెంకట చౌదరి ప్రాంగణం దరి ఎల్వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్లో జరిగిన కార్యక్రమంలో ఎల్విపిఈఐ ఎగ్జిక్యూటివ్ అధ్యక్షులు డా ప్రశాంత్ గర్గ్ మాట్లాడుతూ 1987లో స్థాపించినప్పటి నుంచి ఎల్విపిఈఐ 50,000కు పైగా కార్నియా మార్పిడులు చేసిందని తెలిపారు. శాంతిలాల్ సంఘ్వి కార్నియా ఇన్స్టిట్యూట్ (ఎస్ఎస్సిఐ). ఒక ప్రపంచ వనరుల కేంద్రంగా ఆశించబడిన ఈ కేంద్రం ప్రపంచంలోని కార్నియా వైకల్యం మరియు అంధత్వ కారణాలు మరియు రూపాలన్నిటినీ ప్రభావితం చెయ్యడానికి పనిచేస్తుందన్నారు. ఇది ప్రపంచవ్యాప్తంగా కార్నియా సంరక్షణా సౌకర్యాల సామర్థ్య నిర్మాణం అభివృద్ధికై ఒక పెద్ద వనరు అన్నారు. శాంతిలాల్ సంఘ్వీ కార్నియా ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ డా ప్రవీణ్ వడ్డవల్లి వివరాలు వెల్లడించారు.

డైట్‌లో ప్రపంచ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం

విశాలాంధ్ర - భీమిలి : భీమిలి డైట్ ఘనంగా ప్రపంచ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం జరిగింది ఈ సందర్భంగా జిల్లా విద్యా శికణ సంస్థ ప్రిన్సిపాల్ ఎం జ్యోతి కుమారి మాట్లాడుతూ. సుఖవంతమైన లైఫ్ స్టైల్ కోసం ఉపయోగించే సౌకర్యాలు పర్యావరణానికి కీడు చేయకుండా జాగ్రత్త వహించాలని అన్నారు సోమవారం ప్రపంచ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవాన్ని డైట్లో విజ్ఞానదాయకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓజోన్ పరిరక్షణ కొరకు 1987లో ప్రపంచ దేశాల మధ్య జరిగిన మాంట్రియల్ ప్రోటోకాల్ అనే ఒప్పందం ప్రకారం 100 రకాల ఉత్పత్తులను వాడకుండా ఉండాలనే అవగాహన ప్రజలలో పెంచాలన్నారు. వైస్-ప్రిన్సిపాల్ యు. మాణిక్యం నాయుడు ఆధ్వర్యంలో అధ్యాపకురాలు ఆర్ నీలిమ ఛాత్రోపాధ్యాయులకు ఓజోన్ మరియు పర్యావరణం అనే అంశంపై క్విజ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించుకోవాలని ఓజోన్ పొర చిల్లులు పడడం వల్ల ప్రమాదకరమైన అతినీలలోహిత సూర్యకిరణాల వల్ల జరిగే అనర్థాలను తెలుసుకోవడం వల్ల ఓజోన్ పొరను నాశనం చేసే ఉద్గారాలను ఉత్పత్తి చేయడం తగ్గించవచ్చని అన్నారు. అనంతరం భూగోళాన్ని ఓజోన్ పొర రక్షించే విధానాన్ని గొడుగుల ద్వారా ఛాత్రోపాధ్యాయులు ప్రదర్శించారు. కార్యక్రమంలో సీనియర్ ఆధ్యాపకులు మాణిక్యం నాయుడు ఎల్. సుధాకర్ జిజిఎస్.నాగేశ్వరరావు గొట్టేటి రవి అధ్యాపకులు మహాలక్ష్మి, సోమయాజులు, త్రినాధరావు, నీలిమ, హరిణి, విశ్వేశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శతవసంతాల వేడుకలు

విశాలాంధ్ర - భీమిలి : భీమిలి ప్రభుత్వ ఉన్నత పాఠశాల శత వసంతాల వేడుకలు భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తామని శతవసంతాలు వేడుకలు కమిటీ అధ్యక్షులు గాడు అప్పలనాయుడు అన్నారు. సోమవారం భీమిలి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన పూర్వ విద్యార్థుల సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ డిసెంబర్ నెలలో ఈ వేడుకలు నిర్వహి స్తున్నామని, ఈ కార్యక్రమానికి రాష్ట్ర మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ ను ఆహ్వానించాలని నిర్వహించడం జరుగిందని, ఈ విషయమై ఇప్పటికే స్థానిక శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావుతో మాట్లాడడం జరిగిందని అన్నారు. ప్రధాన కార్యదర్శి మైలపల్లి లక్ష్మణరావు మాట్లాడుతూ స్థానికంగా ఉన్న పూర్వ విద్యార్థులతో పాటు ఇతర ప్రాంతాలలో ఉన్న వారికి కూడా ఆహ్వానం పంపుతు న్నామని, భీమిలి చరిత్ర, పాఠశాల చరిత్ర తెలిసేలా వేడుకలు నిర్వహిస్తామని అన్నారు. పాఠశాల ప్రధానో పాధ్యా యులు పొన్నగంటి రమణ మాట్లాడుతూ వేడుకలు ముందు పాఠశాలకు కొన్ని మరమ్మతులు చేయవలసిన అవసరం ఉందని దీనికి కమిటీ సభ్యులు కృషి చేయాలని అన్నారు. సీనియర్ పాత్రికేయులు పిఆర్పీ వర్మ మాట్లాడుతూ కార్యక్రమం నిర్వహణకు ప్రభుత్వం ముందుకు వచ్చినా నిర్వహించిన కమిటీ కూడా తమ ఏర్పాట్లలో తాము ఉండాలని, వంద సంవత్సరాల వేడుకల సావనీర్ భవిష్యత్ తరాలకు ఈ స్కూల్ కు సంబంధించిన ఒక డాక్యుమెంటరీలో రూపొం దించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి పూసర్ల శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ చౌదరి సత్యరాజు, సభ్యులు చిలకా వెంకట రమణ, ఆత్తిలి చినబాబు, లచ్చుబుగత ఆదినారాయణ, దారపు అప్పారావు, రాజేటి బసవ కృష్ణమూర్తి, సీనియర్ పాత్రికేయులు రంగధాం, పి.బి.ఎమ్.కె వర్మ, కాళ్ళ సాయి, ఎచ్చెర్ల హరి, ఉమా పట్నాయక్, లచ్చుబోతు గణపతి, గంధ రాము తదితరులు పాల్గొన్నారు.

వేములవలస జంక్షన్లో బైక్ దగ్ధం

విశాలాంధ్ర - అనందపురం : ఆనందపురం జంక్షన్ వేములవలస పరిధిలో సోమవారం ఉదయం విశాఖ నుంచి సాలూరు వెళ్తున్న టూవీలర్ పల్సర్ బైక్ ఆనందపురం వేములవలస ఫ్లైఓవర్ వద్దకు వచ్చేసరికి అక స్మాత్తుగా మంటలు చెల్లారేగాయి ద్విచక్ర వాహనంపై ప్రయాణించిన వ్యక్తి అప్రమత్తమై వెంటనే వాహనాన్ని వదిలి దూరంగా వెళ్లి పోయారు .దీంతో దట్టమైన మంటలు చెలరేగి బైక్ అగ్నికి ఆహుత అయింది స్థానిక ట్రాఫిక్ పోలీసులు అందించిన సమాచారం ప్రకారం ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. అనందపురం ట్రాఫిక్ ఎస్ఐ పాపారావు తెలిపిన వివరాలు ప్రకారం దూరం నుంచి రావడం వల్ల షార్ట్ సర్క్యూట్ వలన దగ్ధమైందని తెలిపారు.

డ్రైవింగ్ టెస్ట్, వాహనాలు ఫిట్నెస్ టెస్టులను ప్రైవేట్ సంస్థలకు అప్పగించే ప్రతిపాదన వెంటనే రద్దు చేయాలి

విశాలాంధ్ర - విశాఖ సిటీ : డ్రైవింగ్ టెస్ట్, వాహనాలు ఫీట్ నెస్ టెస్టను ప్రైవేటు సంస్థలకు అప్పగించే ప్రతిపాదన వెంటనే రద్దు యాలని కోరుతూ మద్దిలపాలెం కృష్ణ కాలేజీ రోడ్‌లో ఏఐటీయూసీ కార్యాలయంలో సోమవారం ఉదయం ఆటో డ్రైవర్ల సమావేశంలో ముఖ్య అతిథిగా ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి (ఏఐటీయూసీ) పడాల గోవింద్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన మోటార్ సవరణ చట్టం న్యాయ సంహిత బిల్లులో భాగంగా వాహనాల రిజిస్ట్రేషన్లు, ఫిట్నెస్ సర్టిఫికెట్లు, డ్రైవింగ్ లైసెన్స్ టెస్టింగ్ చేసే ట్రాక్ లను ప్రైవేట్ సంస్థలకు అప్పజెప్పి ఆటోమేటిక్ సెన్సార్ టెస్టింగ్ ట్రాక్ ద్వారా జారీ చేసే విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దీనివల్ల రోజు ఆటో నడివితే గాని పూట గడవని ఆటో డ్రైవర్లు వారి కుటుంబాలు అనేక ఇబ్బందులు పడే ప్రమాదం ఉంది. గతంలో మాదిరిగానే ఆర్‌టిఏ కార్యాలయం ద్వారా రిజిస్ట్రేషన్లు,సర్టిఫికెట్లు లైసెన్సులు జారీ చేసే విధానాన్ని కొనసాగించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ ప్రైవేట్ సెన్సార్ విధానాలు వల్ల ప్రభుత్వానికి, ప్రైవేట్ వ్యక్తులకు జేబులు నిండుతాయి తప్ప వీటివల్ల వాహనదారులకు ఎటువంటి ప్రయోజనం లేదన్నారు. డ్రైవింగ్ టెస్ట్,ఫిట్నెస్ టెస్ట్, ప్రైవేట్ సంస్థలకు అప్పగించే ప్రతిపాదన రద్దు అయ్యే వరకు డ్రైవర్లు ఉద్యమ పోరాటానికి సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వాసు, లోవరాజు, శివ,శ్రీను, నాగు, నంద, గురునాథ్ తదితర డ్రైవర్లు పాల్గొన్నారు.

5వ వార్డు శారదానగర్ కొండపై ఘనంగా అన్నసమారాధన

విశాలాంధ్ర - మధురవాడ : 5వ వార్డు పరిధి శారదానగర్ కొండపై ఘనంగా అన్నసమారాధన నిర్వహించారు. మరిడిమాంబ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం ఉత్సవాల్లో భాగంగా సోమవారం సుమారు 5000 మందికి భారీ అన్న దానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన భీమిలి ఇంఛార్జ్ సందీప్ పంచకర్ల, 5వ వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత ముఖ్య అతిథిలుగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత దైవ కార్యక్రమాల్లో పాల్గొని ఇలాంటి సేవా కారక్రమాలు నిర్వ హించడం అభినందనీయం అన్నారు. అన్ని దానాలు కన్నా.. అన్న దానం మిన్న అనే మాటలను మరిడిమాంబ యూత్ నిజం చేశారన్నారు. భగవంతుడుని భక్తి శ్రద్ధలతో పూజిస్తే వారి ఆశీస్సులు తప్పకుండా మనందరి పైనా ఉంటాయన్నారు. దైవభక్తి, సేవా కార్యక్రమాల్లో యువత ముందుండాలని వారికి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా తాము ఎప్పుడూ అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో శాఖరి శ్రీనివాస్, దేవర శివ, నమ్మి రమణ, బోయి శ్రీను, ముచ్చి రామునాయుడు, మన్యాల సురేష్, మరిడిమాంబ కమిటీ మెంబర్స్, జనసేన, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా పోతిన హాసిని జన్మదిన వేడుకలు

దివ్యాంగులకు పండ్లు, చాక్లెట్స్, బిస్కెట్స్ పంపిణీ

విశాలాంధ్ర - పీఎంపాలెం : పి.ఎస్.బి అధినేత పోతిన నగేష్ సతీమణి పోతిన హాసిని జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా పలు సేవా కార్య క్రమాలను నిర్వహించారు. పిఎంపాలెం, లా కళాశాల దగ్గర ఉన్న విశాఖ అంధుల పాఠశాల పిల్లలకు, మధురవాడ, ద్రోణంరాజు కళ్యాణ మండపం సమీపంలో గల వైజాగ్ ఓల్డేజ్ హెూమ్ వృద్దులకు, మారికవలస,శారదానగర్ లో ఉన్న డెఫ్ అండ్ డెమ్ హాస్టల్ దివ్యాంగులకు అన్నదానంతో పాటుగా పండ్లు ,చాక్లెట్స్ ,బిస్కెట్స్ పంపిణీ చేసారు. ముందుగా పోతిన హాసిని దివ్యాంగుల సమక్షంలో కేక్ కట్ చేసి వారిలో సంతోషం నింపారు. అనంతరం ఆయా సంస్థల ప్రతినిధులు ప్రత్యేక ప్రార్థనలు,పూజలను నిర్వహించి సేవా కార్యక్రమాలు నిర్వహించిన పోతినే నగేష్ దంపతులకు ధన్యవాదాలు తెలియయజేసారు.

విశాఖ ఉక్కు పోరాటం తీవ్రతరం

విశాలాంధ్ర - కూర్మన్న పాలెం : విశాఖ ఉక్కు ం ఆంధ్రుల హక్కు అని, త్యాగాల పునాదుల మీద ఏర్పాటైన ఉక్కు ను దోచుకునే హక్కు కేంద్రానికి లేదని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి. ఆదినారాయణ అన్నారు. ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపడుతున్న రిలే దీక్షలు సోమ వారానికి 1313వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షల్లో ఏఐటియూసి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి ఆదినారాయణ మాట్లాడుతూ ఉక్కు రిలే దీక్షలు ప్రారంభమై నేటికీ 1313 రోజులైనప్పటికి కేంద్రంలో చలనం లేదని అన్నారు. ఉక్కును కాపాడు కోవడం కోసం ఎలాంటి పోరటానికైనా సిద్దమన్నారు. ఉక్కు ను కాపాడుకోవడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఇంకా ఈ దీక్షల్లో నాయకులు మ సే న్ రావు, డొక్కా నర్సింగరావు , కె. రాజబాబు, సాంబ శివ, జి.రాజు, డేవిడ్, సలాది శ్రీను పాల్గొన్నారు.

సింహగిరిపై ముగిసిన పవిత్రోత్సవాలు

విశాలాంధ్ర - సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామివారి ఆలయంలో దివ్య పవిత్రోత్స వాలు సోమవారంతో ముగిశాయి. ఉదయం పవిత్ర అవరోహణ (పవిత్ర విసర్జన), మహా పూర్ణాహుతి హెూమం, మహా ఆశీర్వచనాన్ని ఆలయ అర్చకులు, పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. పవిత్రోత్సవాలు సందర్భంగా గత ఐదు రోజులుగా నిలిచిన ఆర్జిత "సేవలు, నిత్య కల్యాణాలు నేటి ఉదయం నుంచి పునరుద్ధరిస్తామని ప్రధాన అర్చకులు జి శ్రీనివాసాచార్యులు, స్థాణాచార్యులు రాజ గోపాల్ తెలిపారు. ఏడాది పొడుగునా తెలిసీ తెలియక చేసిన తప్పిదాలకు ప్రాయశ్చితంగా పవిత్రోత్సవాలు నిర్వహిస్తాం అన్నారు. ఆలయం లోని అన్ని దేవతామూర్తులకు ధరింప చేసిన పవిత్రాలను మనం ధరిస్తే మంచి జరుగుతుందని పూర్వీకులవిశ్వాసం. పవిత్రోత్సవాలు నిర్వహించడం వల్ల సింహాద్రి అప్పన్న కరుణాకటాక్షాలు భక్తులపై ఉంటాయని వైదిక పెద్దలు పేర్కొన్నారు. కార్యక్రమంలో భీమిలీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, అనువంశిక ధర్మకర్త అశోక్ గజతిరాజు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ - దుర్గ్ వందే భారత్ రైలు ప్రారంభం...

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : విశాఖపట్నం రైల్వే స్టేషన్ వేదికగా సోమవారం మధ్యాహ్నం విశాఖపట్నం - దుర్గ్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ట్రెయిన్ (20830) ప్రారంభోత్సవ కార్య క్రమం జరిగింది. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు, విశాఖ ఎంపీ శ్రీ భరత్, రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు, స్థానిక ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, గనబాబు, విష్ణుకుమార్ రాజు, మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, రైల్వే డి.ఆర్.ఎం. సౌరభ్ ప్రసాద్ , సీపీ బాగ్చి తదితరులు పాల్గొని జెండా ఊపి రైలును ప్లాట్ ఫారం - 1 నుంచి ప్రారంభించారు. స్థానిక రైల్వే అధికారులు, వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, ఈ కార్యక్రమంలో భాగస్వామ్యమయ్యారు.

డయేరియా వైద్య ఆరోగ్య సిబ్బంది అప్రమత్తం

విశాలాంధ్ర కథనానికి స్పందన....

త్రాగునీటిలో ఎరుపు నీళ్లు రావడం వలనే ఈ వ్యాధి వచ్చింది

ముచ్చర్ల గ్రామంలో వైద్య శిబిరం

గ్రామాన్ని సందర్శించిన జిల్లా వైద్యాధికారి జగదీశ్వర్ రావు

విశాలాంధ్ర - ఆనందపురం : మండలం లో ముచ్చర్ల గ్రామంలో సోమవారం వైద్య శిబిరాలు నిర్వహించారు. గ్రామంలో డెంగ్యూ డయేరియాతో పలువురు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని పత్రికల్లో వెలువడిన సంగతి తెలిసింది. ఈ మేరకు జిల్లా వైద్యాధికారి జగదీశ్వరరావు సొంట్యాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పద్మ, రమేష్ సిబ్బంది గ్రామంలో వైద్య సేవలు శిబిరాలు ఏర్పాటు చేశారు. గ్రామంలో పర్యటించి పారిశుద్ధ్యం, త్రాగునీటిని పరిశీలించారు. త్రాగునీటిలో ఎరుపు రంగు నీరు రావడం కానీ కారణంగా నీరు కలుషితమై డయేరియా రావడానికి అవకాశం ఉందని నీటి నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపించారు. పంచాయతీ కార్యదర్శి నీటి నమూనాలను సేకరించి ఆర్డబ్ల్యూఎస్ ల్యాబ్ కు పంపారు సెప్టెంబరు 11, 14 తేదీల్లో అన్న సంతార్పణలో ప్రజలు ఆహారం తీసుకున్నారని వాటి ద్వారా ఏమైనా అతిచార వ్యాధులు రావడానికి అవకాశం ఉందని పరిశీలిస్తున్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ రమేష్ తగరపువలస ఎన్నారై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను సందర్శించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సొంట్యాం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ పద్మ, డాక్టర్ రమేష్ ఎం పి హెచ్ ఈ ఓ ఈ పరమేశ్వరరావు, హెల్త్ సూపర్వైజర్ ఈశ్వరరావు , ఏ.ఎన్ ఎం రాములమ్మ ఆశ కార్యకర్త సన్యాసమ్మ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మా కుమారీస్ సంస్థ సేవలు అమోఘం

మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ

విశాలాంధ్ర - విశాఖ సిటీ : బ్రహ్మకుమారి సంస్థ అందిస్తున్న ఆధ్యాత్మిక సేవలు అమోఘం అని విశాఖ మాజీ డిప్యూటీ మేయర్, టీడీపీ సీనియర్ నాయకుడు దాడి సత్య నారాయణ ప్రశంసించారు. నగరంలోని సింధూర అతిథి గృహంలో బ్రహ్మ కుమారీస్ విశాఖ పట్నం మీడియా వింగ్ సర్వీస్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సెప్టెంబర్ 26 నుంచి రాజస్థాన్ మౌంట్ అబూ లో జరిగే జాతీయ మీడియా సదస్సు ను విశాఖ జర్నలిస్టులు జయప్రదం చేయాలి అని కోరారు. పలు అంశాలు మీద అక్కడ విశ్లేషణలు జరుగుతాయన్నారు. తాను బ్రహ్మ కుమారీస్ సంస్థ బోధనలు అనుసరిస్తున్నానని అన్నారు. జర్నలిస్టుల యాత్ర విజయ వంతం అవ్వాలి అని ఆశాభావం వ్యక్తంచేశారు. బ్రహ్మ కుమారీస్ కేంద్రాలు ఆధ్యాత్మిక సౌరభాలు వెదజల్లుతున్నాయి అని ప్రశంసించారు. అనంతరం నిర్వా హకులు ఆయనను, జాతీయ వినియోగదారుల మండలి చైర్మన్‌సాయి రమేష్, నంది అవార్డు గ్రహీత శివ జ్యోతి, ఇతర అతిథులను శాలువ జ్ఞాపిక లతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల దినోత్సవం వేడుకలను నిర్వహించారు. రాజస్థాన్ లో గల మౌంట్ అబూలో ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరియ విశ్వవిద్యాలయం అంతర్జాతీయ ముఖ్య కేంద్రంలో జాతీయ మీడియా సదస్సు జరుగుతుందని బ్రహ్మ కుమారీస్ సంస్థ ప్రతినిధి రామేశ్వరి తెలిపారు. మీడియా సమావేశంలో సదస్సు వివరాలు వెల్లడించారు. ఈ ఏడాది సెప్టెంబర్ నెల 26 నుండి 30 వరకు జరగబోయే జాతీయ మీడియా సదస్సుకు విశాఖ జర్నలిస్టులు 32 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఆమె గుర్తు చేశారు. సదస్సులో దేశం నలుమూలల నుంచి అధిక సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొంటారన్నారు. ఆరోగ్యం, ఆధ్యాత్మికత, మెడిటేషన్ వంటి అంశాలు మీద అవగాహన కల్పిస్తారని తెలిపారు. విశాఖలో గల ప్రింట్, ఎలక్ట్రానిక్, వెబ్ చానల్స్ మీడియా ప్రతినిధులను తీసుకు వెళ్తున్నా మన్నారు. మానసిక, శారీరక దృఢత్వం కోసం సదస్సులో పలు సూచనలు, సలహాలు ఇస్తారన్నారు. ఈ సదస్సులో రాజయోగ ధ్యానం, తదితర క్లాసులు జరుగుతాయన్నారు. సెప్టెంబర్ 27 న ఆరోగ్యకర - సంతోష కర సమాజం ఆధ్యాత్మిక సాధికారత - మీడియా పాత్ర అంశం మీద జాతీయ సదస్సు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ నెల 28 న పాజిటివ్, నెగెటివ్ డ్యిమెన్షన్ ఆఫ్ సోషల్ మీడియా అంశం మీద ప్లీనరీ సెషన్ వుంటుందన్నారు. న్యాయమూర్తులు, మీడియా ప్రతినిధులకు పలు అంశాలు మీద సేషన్లు , వర్క్ షాపులు వుంటాయని తెలిపారు. బ్రహ్మా కుమారీస్ సంస్థ ప్రపంచ వ్యాప్తంగా 142 దేశాల్లో ఆధ్యాత్మిక ప్రచారం చేస్తున్నారన్నారు. అక్టోబర్ నెలలో ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు , విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణ బాబు, టీడీపీ నేత దాడి సత్యనారాయణ వంటి ప్రముఖులు పాల్గొంటారు అని తెలిపారు. జాతీయ వినియోగదారుల మండలి చైర్మన్ సాయి రమేష్, మాట్లాడుతూ, మౌంట్ అబూ పరమ పవిత్ర పుణ్య క్షేత్రం అన్నారు. మీడియా సమావేశంలో బ్రహ్మా కుమారీస్ సంస్థ సభ్యులు సిద్దు, మురళీకృష్ణ, సునీత, నారాయణ, భవాని, సత్యవతి, లావణ్య, పావని, రత్న కుమారి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎన్టీఆర్ భరోసా పింఛన్ శిబిరం పునః ప్రారంభం

విశాలాంధ్ర - అనకాపల్లి : నేటి (17)న ఉదయం ఎన్టీఆర్ మున్సిపల్ గ్రౌండ్ లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పరిశీలన శిబిరము తిరిగి ప్రారంభిస్తున్నట్టు జిల్లా ఎన్టీఆర్ మెడికల్ సూపరింటెండెంట్, డిసిహెచ్ ఎస్ఎస్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. భారీ వర్షాలు, తుఫాన్లు కారణంగా వాయిదా పడిన కార్యక్రమాన్ని తిరిగి నిర్వహించడానికి ఏర్పాటు చేశామన్నారు. ఈ శిబిరంలో కొత్తగా దివ్యాంగుల పింఛను కు సంబంధించి ఎటువంటి ధ్రువీకరణ పత్రాలు మంజూరి చేయడం ఉండదని గమనించాలన్నారు. చెవిటి, అంధత్వం, మూగ మానసిక రోగాలు కలిగి ఉన్నవారు ఈ శిబిరానికి అనరులని, అటువంటివారు రానవసరం లేదని ఎస్ శ్రీనివాస రావు తెలియజేశారు. కొత్తగా దివ్యాంగుల పింఛన్ పొందగోరేవారు ఆసుపత్రి ఆవరణలో ఉన్న మెడికల్ సూపరింటెండెంట్ వారి కార్యాలయంలో సంప్రదించి సంబంధిత వివరాలు తెలుసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. శిబిరం నిర్వహణ వివరాలు మండలాలు వారీగా ఇలా ఉన్నాయి. 17వ తేదీ సబ్బవరం, కే కోటపాడు, 18 న నర్సీపట్నం, పాయకరావుపేట, 19న కసింకోట, ఎలమంచిలి, 20న కోటవురట్ల, నక్కపల్లి, 21న నాతవరం, గొలుగొండ, 23 న రావికవతం, రోలుగుంట, 24న దేవరాపల్లి, బుచ్చయ్యపేట, 25న ఎస్ రాయవరం, మాకవరపాలెం, 26న చీడికాడ, మాడుగుల మండలాలకు చెందిన దివ్యాంగులు శిబిరాలను చేసుకోవాలని ఆయన కోరారు.

మంచానికే పరిమితమైన దివ్యాంగులకు ఎన్టీఆర్ ఆసుపత్రిలో ధ్రువీకరణ

విశాలాంధ్ర - రావికమతం : మంచానికే పరిమితమైన దివ్యాంగులకు 15 వేల రూపా యలు పెన్షన్ మంజూరు చేస్తుందని మండల దివ్యాంగుల సంఘం గౌరవ అధ్యక్షుడు ఏఆర్‌జె నర్సింగరావు తెలిపారు. సోమవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మంచానికి పరిమితమైన కిడ్నీ రోగులు, పక్షవాతానికి గురైన వారు గుండె మార్పిడి చేయించు కున్న తదితర దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం నెలకు 15 వేల రూపాయలు పెన్షన్ మంజూరు చేస్తున్నారు. దీని కోసం 80 శాతం వికలాంగత్వం ఉన్నా సదరం సర్టిఫికెట్ తో పాటు ఈనెల 23 సోమవారం అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలి వెళ్లలని తెలిపారు. ఇక్కడ వైద్యులు 15వేల రూపాయలు పెన్షన్ పొందుటకు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు ఉన్న యెడల ప్రభుత్వానికి సిఫార్సు చేస్తారని వివరించారు. ఈ దృష్ట్యా మండలంలో మంచానికి పరిమితమైన రోగులు ఎన్టీఆర్ ఆసుపత్రికి ధ్రువీకరణకు వెళ్లాలని ఆయన కోరారు.

మద్యం మత్తులో చోడవరం పోలీస్ స్టేషన్ ఎదుట ఉల్లిపాయల ఆటో బోల్తా

విశాలాంధ్ర - చోడవరం : చోడవరం పట్టణ పోలీస్ స్టేషన్ ఎదుట సోమవారం ఉల్లిపాయల ఆటో బోల్తాపడింది. ఈ సంఘటన వివరాలు ఇలా వున్నాయి. ఉల్లిపాయలు వ్యాపారం చేసుకుంటూ తిరిగి వస్తున్న క్రమంలో డ్రైవర్ మద్యం మత్తులో ఉండి డివైడర్లపై దూసుకుపోవడంతో ఆటో బోల్తా పడింది. గొల్లప్రోలు గ్రామానికి చెందిన ఉల్లిపాయలు వ్యాపారి చోడవరంలో వీరబాబు ఉల్లిపాయలు షాపులో టి.వీరపాలి పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో మద్యం ఫుల్లుగా తాగి ఆటో తీసుకొస్తున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు. స్టేషన్ ముందు ఆటో బోల్తా పడిన పోలీసులు ఎవరు రాలేదు. అక్కడే ఉన్నా టాక్సీ స్టాండ్ సిబ్బంది వెంటనే ఆటోని, క్రింద పడిన ఉల్లిపాయలను డ్రైవర్ను పైకి లేపారు. గాయాలతో డ్రైవర్ బయటపడ్డాడు.

అటవీ శాఖలో అవినీతి రాజ్యమేలుతుంది.. టేకు చెట్లకు ఇబ్బడి ముబ్బడిగా అనుమతులు

విశాలాంధ్ర - గొలుగొండ : వ్యవసాయ పంట పొలాల్లో ఉన్న టేకు చెట్లు నరికేందుకు అడివీశాఖ అధికారులకు వ్యవసాయ రైతులు అనుమతుల కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్నదే తడువుగా అటవీశాఖ అధికారులు ఇష్టా రాజ్యంగా అనుమతులు మంజూరు చేస్తున్నారు. మండలంలో వివిధ గ్రామాల్లో ఉన్న టేకు చెట్లకు అనుమతులు కోసం దరఖాస్తు నరికేటప్పుడు వ్యక్తి చెట్లు నరికేటప్పుడు సంబంధిత ఫారెస్ట్ అధికారులు ఉండాల్సి ఉండగా ఏ ఒక్క అధికారి కూడా ఆ ప్రాంతంలో ఉండకుండా తూతూ మంత్రంగా చెట్లకు నంబర్లు వేసి వ్యాపారస్తులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఎక్కువగా వినిపిస్తున్నాయి వాస్తవానికి చెట్లు నరికేటప్పుడు అధికారులు ఉండి ప్రతి చెట్టుకు ఎన్ని మొక్కలు వస్తున్నాయని లెక్కలు వేయాలి అదే విధంగా సైజులు పెట్టి పర్మిషన్లు ఇవ్వాల్సింది పోయి ఇష్టానుసారంగా అటవీశాఖ అధికారులకు తాంబూలాలు అందడమే తడువుగా అనుమతులు మంజూరు చేస్తున్నారు. బీటు పరిధిలో ఉన్న గార్డుకి ఎటువంటి పరిమిషన్ ఇచ్చే అధికారం లేకపోవడం రేంజ్ అధికారి సెక్షన్ అధికారి మాత్రమే అనుమతులు ఇవ్వడం ఏదైనా సమస్య ఉత్పన్నమైతే వాటిని దిగువ స్థాయి సిబ్బంది పైకి నెట్టివేసే పరిస్థితులు తమ శాఖలో ఉత్పన్నం అవుతున్నాయని దిగువ స్థాయి సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి పట్టాలో ఉన్న వాటికి మాత్రమే పరిమిషన్ ఇవ్వాల్సింది, పొగ ఇతరుల పంట పొలంలో ఉన్న చెట్లను నరికి ముందుగా పరిమిషన్ తీసుకున్న వాటి పేరు మీద ఈ టేకు చెట్లను రవాణా సాగించేందుకు సాక్షాత్తు అటవీశాఖ అధికారులు కొమ్ము కాస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదే వ్యాపారంలో సిద్ధహస్తులైన వారు అధికారులను లోబర్చుకొని ఇష్టానుసారంగా ఎక్కడపడితే అక్కడ చెట్లను నరికి తరలించికు పోతున్నారు. అసలు చెట్లు నరికేటప్పుడు ఎన్ని చెట్లు నరికారు వాటికి ఏ సైజులో ముక్కలు వచ్చాయి ప్రతిదీ కూడా నంబర్లతో సహా వెయాల్సి ఉండగా వాహనంలోకి దుంగలను ఎక్కించేటప్పుడు మాత్రమే వారి యొక్క మామూలు గురించి వస్తుంటారు తప్ప పూరి స్థాయిలో అధికారులు ఎవరూ ఉండకుండా నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడం జరుగుతుందని పలువురు ఆరోపణలు చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నత స్థాయి అధికారులు దిగివస్థాయి అధికారులు చేసే విన్యాసాలపై దృష్టి సారించకపోయి నట్లయితే ప్రభుత్వం ఆదాయానికి గండిపడడమే కాకుండా విలువైన టేకు సంపద అక్రమంగాతరలి పోతుందని పలువురు అంటున్నారు.

రోజులు గడుస్తున్న కదలని తాచేరు వంతెన తాత్కాలిక నిర్మాణం! పట్టించుకోని అధికార యంత్రాంగం!

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట : ఇటీవల కురిసిన వర్షాలకు విజయరామరాజుపేట తాచేరు వంతెన కల్వర్టు పూర్తిగా దెబ్బతింది దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు భారీ వర్షాలకు తాచేరు డైవర్షన్ రోడ్డు కొట్టికుపోవడంతో ఈ రోడ్డుపై రవాణా ను అధికారులు నిలిపివేశారు. దీంతో పాడేరు అనకాపల్లి విశాఖ చోడవరం ప్రాంతాలకు రవాణాకు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారు. పాడేరు నుండి నర్సీపట్నం నుండి విశాఖపట్నం వెళ్లాలంటే వడ్డాది వరకు వచ్చి వడ్డాది నుంచి ఆటోని ఆశ్రయించవలసి వస్తుంది ఆటో డ్రైవర్లు ప్రయాణికుల వద్ద నుండి అధిక మొత్తాన్ని వసూలు చేస్తూ ప్రయాణాలు చేస్తున్నారు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఆటోలు గౌరీపట్నం మీదుగా సింగిల్ రోడ్డు కావడంతో తీవ్ర ట్రాఫిక్ సమస్యను ఎదుర్కొంటున్నారు. స్కూలుకు వెళ్లే విద్యార్థులు ఉద్యోగాలకు చేస్తున్న ఉద్యోగినిలు తదితరులు టైం కి విధులకు హాజరు కాలేకపోతున్నారు. 108 వాహనాల సైతం ఆ రోడ్డు కుండా వెళ్లాలంటే నరకం అనుభవించవలసిందే విజయరామరాజుపేట ప్రజలు దగ్గర్లో ఉన్న వడ్డాదికి రావాలంటే రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న వడ్డాది రావాలంటే 15 కిలోమీటర్లు తిరిగి రావలసి వస్తుంది. స్కూల్ కి కాలేజీలకి వెళ్లే విద్యార్థులు ఉదయం 6:30 కి బయలు దేరితే కానీ 9 గంటలకి కూడా వెళ్లే అవకాశం కనిపించడం లేదు. వాతావరణం శాఖ వారు మరో మూడు రోజులు పాటు వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని హెచ్చరికలు జారీ చేస్తున్నారు దీంతో ప్రజలు మరింత ఇబ్బందులు పడే అవకాశం ఉందని వాపోతున్నారు దయచేసి ఉన్నత అధికారులు స్పందించి తాచేరు వంతెనపై కనీసం కాలినడకన మార్గం అయిన ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు

రీ సర్వే పూర్తయిన గ్రామాలలో తప్పులు సవరింపునకు దరఖాస్తు చేసుకోండి

తహాశీల్దార్ మహేశ్వరరావు

విశాలాంధ్ర - రావికమతం : మండలంలో రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో తప్పులు సవరింపుకు దరఖాస్తు చేసుకోవాలని తహసిల్దార్ మహేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో 33 రెవెన్యూ గ్రామాలకు 19 గ్రామాలలో భూములు రీ సర్వే పూర్తి అయిందన్నారు. రీ సర్వే జరిగిన గ్రామాలలో సర్వే సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన భూములకు చెందిన యజమానుల పేర్లు, విస్తీర్ణం, ఆన్లైన్లో తప్పుగా నమోదయిందని అధిక సంఖ్యలో ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకున్న ప్రభుత్వం రీ సర్వేలో చోటుచేసుకున్న తప్పులను దరఖాస్తు రూపంలో ఆయా గ్రామ వీఆర్వోలకు అందజేయాలని ఉత్తర్వులు జారీ చేసిందన్నారు.. మండల మొత్తం అందిన ఫిర్యాదులను నివేదిక రూపంలో ప్రభుత్వానికి పంపుతామని తెలిపారు. తదుపరి ఆదేశాలు వచ్చిన వెంటనే రైతుల నుంచి అందిన దరఖాస్తులపై చర్యలు ఉంటాయని తహసీల్దార్ మహేశ్వరరావు తెలిపారు.

సెలవు దినాల్లో విద్యాసంస్థల నిర్వహణ

విశాలాంధ్ర - పాయకరావుపేట : ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి పాయకరావుపేటలోని ప్రైవేట్ కళాశాలలో సెలవు దినాల్లో తరగతులు నిర్వహిస్తున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.రమణ తెలిపారు. సెలవు దినాల్లో విద్యాసంస్థలు నడుపుతున్నారని తెలిపారు. ప్రభుత్వ సెలవు దినాలలో విద్యాసంస్థల నడపకూడదని పలుమార్లు విద్యాశాఖ, అధికారుల దృష్టికి భారత విద్యార్థి ఫెడరేషన్ తీసుకెళ్లడం, వినతిపత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. అయినప్పటికీ ప్రైవేటు విద్యాసంస్థలపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వలన మిలాద్ నభి సందర్భంగా ప్రభుత్వం సెలవు ప్రకటించినప్పటికీ విద్యాసంస్థలకు సెలవు ఇవ్వకపోవడం అత్యంత దుర్మార్గమని, విద్యార్థులను తీవ్ర ఒత్తిడికి తీసుకురావడం, అధిక ఫీజులు వసూలు చేయడం విద్యాసంస్థలు చేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ్, రోహిత్, గణేష్ పాల్గొన్నారు.

ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ని కలవాలని ఉక్కు పోరాట కమిటీ ప్రయత్నం

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం : విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ సమావేశం ఐ ఎన్.టియు సి కార్యాలమంలో సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి గుర్తింపు యూనియన్ అధ్యక్షులు పోరాట కమిటి కన్వీనర్ అధ్యక్షతను జరిగిన సమావేశంలో ప్రస్తుత ప్లాంట్ పరిస్థితి, రాజకీయ పార్టీల తీరులో జరుగుతున్న పరిణామాలు, ఉత్పత్తి కావాలని తగ్గించటం. తదితర అంశాలతో వాడివేడిగా చర్చించారు. అనంతరం ఈ సమావేశంలో ఈ నెల 19వ తేదీన మంగళగిరిలో జనసేన అధ్యక్షుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ని కలవాలని నిర్ణయించారు. ఈ మధ్యకాలంలో వరదలతో అతలాకుతలమైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ రాష్ట్రాలకు, ఉక్కు ఉద్యోగులు అర్ధ రోజు వేతనాని ఇవ్వాలని నిర్ణయం చేశారు. వీలైనంత త్వరలో యాజమాన్యంతో కలిసి ఢిల్లీలో జరుగుతున్నటువంటి పరిణామాల మీద పూర్తిస్థాయి వివరాలు తీసుకోవాలని అందకు తగువిధంగా పోరాటాన్ని నిర్వహంచాలని, కేంద్రప్రభుత్వం పైన వత్తిడిని పెంచాలని అభిప్రాయాన్ని వ్యక్త పరిచారు. పవన్ కళ్యాణ్‌ని కలిసే విషయమై విశాఖపట్నంలో ఉన్న జనసేన ఎమ్మెల్యేలు పార్టీ ప్రతినిధులను కలవాలని, త్వరలో ఉక్కు ఉద్యమాన్ని తీవ్రతరం చేయడంలో భాగంగా ఆమరణ నిరాహార దీక్షలు చేయాలని నిర్ణయన్ని తీసుకున్నామని ప్రతినిధిలు తెలిపారు. ఈ సమావేశంలో డి.ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్, జె. అయోద్యరామ్, రామకృష్ణ, ప్రసాద్, యు అప్పలరాజు, వరసాలశ్రీనువాస్, పరంధామయ్య, శ్రీనువాస్‌నాయుడు, పూల్లరావు, శివ, నీరుకొండ రామచంద్రరావు, కె.వెంకటరావు, చిత్రడ సన్యాశిరావు, మహాలక్ష నాయుడు తో వివిధ కార్మిక సంఘాలు ప్రతినిదిలు నిర్వాసిత నాయకులు తదితర్లు పాల్గోన్నారు.

వైజాగ్ లో అమేజాన్ ఫెస్టివ్ బాక్స్ కాంపైన్ ప్రారంభం

రెట్టింపు సంఖ్య క్యూ ఓ క్యూ వృద్ధి సాధించిన అమెజాన్ డాట్ ఇన్

విశాలాంధ్ర - విశాఖపట్నం : పండగ సీజన్ ఆరంభమవడంతో అమేజాన్ ఇండియా ఫెస్టివ్ బాక్స్ పేరుతో ప్రచార క్యాంపెయిన్‌ను విశాఖపట్నంలో ప్రారంభించింది. ఈ మేరకు నగరంలోని సీఎంఆర్ సెంటర్‌లో ఒక బాక్స్‌ను అందుబాటులో ఉంచి ప్రజల అవసరాలను తెలుసుకునే ప్రయత్నం ఆరంభించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అమెజాన్ ఇండియా అవుట్ డోర్స్, కిచెన్ హెూం విభాగ డైరెక్టర్ కే. ఎన్.శ్రీకాంత్ మాట్లాడుతూ సెప్టెంబర్ 18 వరకు వైజాగ్ ప్రజల హృదయాలకు సాటిలేని అనుభవాన్ని తెస్తోం దన్నారు. కస్టమర్లకు అమేజాన్ వారి రాబోయే గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సేల్‌తో వారిని నిమగ్నం చేస్తూనే "అమేజాన్ ఫెస్టివ్ బాక్స్" అతి పెద్ద ఇన్ స్టలేషన్ తో వేడుక చేస్తోందన్నారు. ఈ విలక్షణమైన యాక్టివేషన్ తో, ప్రేక్షకులు "కోరిక కోరవచ్చు" తమ ప్రియతములకు బహుమతిగా వారు ప్రేమతో ఇవ్వాలని కోరుకున్నది భాగస్వామం చేయవచ్చునని చెప్పారు. ఈ చొరవ వైజాగ్ యొక్క విలక్షణత అమేజాన్ వారి అతి పెద్ద వార్షిక సంబరం యొక్క పరిపూర్ణమైన మిశ్రమంగా అభివర్ణించారు.

భక్తి పారవశ్యంగా వినాయక ఉత్సవాలు పలుచోట్ల అన్నసంతర్పణ కార్యక్రమాలు..

విశాలాంధ్ర - అనందపురం : మండలంలోని వేములవలస ఎస్సీ కాలనీ, వెల్లంకి-2లో భక్తి పరవశ్యంగా వినాయక ఉత్సవాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా వేముల వలస ఎస్సీ కాలనీలో సోమవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని స్థానిక పంచాయతీ ఉపసర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ విశిష్ట అతిథిగా హాజరై ప్రారంభించారు. అందరిలోనూ భక్తిభావం పెరగాలన్నారు. అటువంటప్పుడే మనం చేసే మంచికి సార్థకత లభిస్తుంది అన్నారు. ఈ అన్నదాన కార్యక్రమానికి తన వంతు సహాయంగా 15 వేల రూపాయలు ధన సహాయం చేశారు. కార్యక్రమంలో సాయి గణేష్ యూత్ సభ్యులు లంక రాజు, ఉప్పాడ సత్యనారాయణ, రమణ, దుర్గ, లంక ఆకాష్, ఉప్పాడ శంకర్, రాచర్ల వెంకటరావు, లంక అప్పారావులు పాల్గొని సహాయ సహకారాలు అందజేశారు. అదేవిధంగా వెల్లంకి-2లో విఘ్నేశ్వర యూత్ ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ఉత్సవ కమిటీ అతనికి సన్మానం జరిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులుశ్రీనివాస్,శివ,రాజు,చక్రవర్తి, అనిల్, యశ్వంత్, రాకేష్, చరణ్, సాయి, మహేష్, భాను, కోరాడ రమణలు పాల్గొన్నారు.

వైభవంగా వినాయకుడి నిమజ్జనం

విశాలాంధ్ర - యస్.రాయవరం : మండల కేంద్రం ఎస్.రాయవరం లో శివాలయం వద్ద ఏర్పాటుచేసిన బాల గణపతి వినాయకుడు నిమజ్జనం ఊరేగింపు వైభవంగా జరిగింది. సోమవారం సాయంత్రం ఊరేగింపు సందర్భంగా మహిళలచే చిడతల కార్యక్రమం ఏర్పాటు చేశారు. పలువురు యువకులు డాన్సులతో అదరగొట్టారు.

రహదారులపైనే వాహనాలు.. పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర - పరవాడ : పరవాడలో పలు చోట్ల ట్రాఫిక్ అస్తవ్యస్తంగా మారింది. ప్రధాన రహదారులపై ఎక్కడపడితే అక్కడ వాహనాలను పార్కింగ్ చేయడంతో ..రాకపోకలకు తీవ్ర అంత రాయం కలుగుతోంది. సబ్‌స్టేషన్ కూడలి వద్ద న్యూకాలనీ మీదుగా వెన్నెలపాలెం వెళ్లే మార్గంలో రోడ్డుకిరువైపులా ఇష్టాను సారంగా ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు. దీంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలు సైతం తప్పుకోవడానికి అష్టకష్టాలు పడుతు న్నాయి. ముఖ్యంగా అచ్యుతాపురం, గాజువాక, విశాఖపట్నం, అనకాపల్లి తదితర ప్రాంతాలకు వెళ్లే ఉద్యోగులు, కార్మికులు తదితరులు ఈ కూడలిలోనే ద్విచక్ర వాహనాలను పార్కింగ్ చేసి బస్సులలో వెళ్తున్నారు. ఈ అనధికార పార్కింగ్‌తో విశాలమైన రహదారి కాస్త ఆక్రమణకు గురై చిన్న చిన్న వాహనాలు సైతం తప్పుకోలేని దుస్థితి ఏర్పడింది. నియంత్రించే వారు లేకపోవడంతో ఈ కూడలిలో రోజురోజుకూ ట్రాఫిక్ కష్టాలు ఎక్కువవుతున్నాయి. అలాగే మండల పరిషత్ కూడలిలో భారీ వాహనాలు రోడ్డుపై ఇష్టానుసారంగా నిలుపుతున్నారు. అసలే ప్రమాదకర మలుపు పైగా రోడ్డుకి ఇరువైపులా భారీ వాహనాలు నిలిపేస్తుండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. గంటల కొద్దీ లారీలను రోడ్లపైనే నిలిపేస్తున్నారు. ఉదయం 7 నుంచి 9 గంటల వరకు సాయంత్రం 5 నుంచి 8 గంటల వరకు ఆయా ప్రాంతాల్లో రద్దీ ఎక్కువగా ఉండటంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. విద్యాసంస్థల బస్సులు, పరిశ్రమల బస్సులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వందల సంఖ్యలో వాహన రాకపోకలతో రోడ్లు ఆక్రమణకు గురికావడం వంటి పరిస్థితులు దీనికి ప్రధాన కారణం. వాహనాలు ఎక్కడపడితే అక్కడ నిలిపి ఉంచడంతోనే ఈ సమస్య మరింత జటిలంగా మారుతుంది. ట్రాఫిక్‌ను నియంత్రించడంతో అధికారులు కూడా చర్యలు చేపట్టం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టి సారించి రెండు కూడళ్లలోని అనధికార పార్కింగ్‌లను నియంత్రించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.